

బలహీనుల కూటమికి ఓటమి భయం

సీఎం జగన్‌ను ఎదుర్కొనే దమ్ములేక బలహీనులందరూ కూటమిగా ఏర్పడి పోటీ పడుతున్నారని వారికి ఓటమి తప్పదని ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి అన్నారు.

- 8లో..



కాపులకు అండగా వైఎస్సార్‌ సీపీ

వైఎస్సార్‌ సీపీ కాపులకు అండగా నిలుస్తోందని సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున అన్నారు.

- 8లో..

గరిష్టం/కనిష్టం
34/25

వాతావరణం

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. పొగమంచు కురుస్తుంది.

రంజాన్‌ వేళలు

సోమవారం - ఇఫ్తార్‌ : సా॥ 6.27

మంగళవారం - సహరీ : ఉ॥ 4.49



న్యూస్‌రీల్‌

పూర్తి కాలం చికిత్సతో క్షయ వ్యాధి మాయం



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

ఒంగోలు టౌన్‌: క్షయ వ్యాధిని వీలైనంత త్వరగా గుర్తించి పూర్తి కాలం చికిత్స తీసుకుంటే మటుమాయం అవుతుందని జిల్లా లెప్రసీ, హెచ్‌ఐవీ అండ్‌ టీబీ అధికారి డాక్టర్‌ సురేష్‌కుమార్‌ తెలిపారు. ఆదివారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్‌ కార్యాలయం నుంచి అంబేడ్కర్‌ భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్‌ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధికి ప్రభుత్వం ఉచితంగా మందులతో పాటు పోషకాహారం కోసం నెలకు రూ.500 బాధితులకు అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో డాక్టర్‌ తిరుమలరావు, డాక్టర్‌ జాన్‌ రిచర్డ్స్‌, డాక్టర్‌ జహంగీర్‌, డాక్టర్‌ సీహెచ్‌ వంశీకృష్ణ, డా.సృజన, డా.రంగకుమార్‌ యాదవ్‌, జిల్లా ప్రోగ్రామ్‌ కో ఆర్డినేటర్‌ రత్నకుమారి పాల్గొన్నారు.

అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. పంట సాగుచేసుకునే దశ నుంచి దిగుబడులు అమ్ముకునే వరకు వారికి అండగా నిలుస్తోంది. రైతులు పెట్టుబడుల కోసం ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు చేసి అవస్థపడకుండా బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తోంది. చంద్రబాబు హయాంలో ఉన్న దానికన్నా గరిష్ట రుణపరిమితిని గణనీయంగా పెంచి రైతులకు చేయూతనిస్తోంది.



సాగులో ఉన్న మిరప

అన్నదాతకు ఆర్థిక దన్ను

- బాబు హయాం కన్నా రెట్టింపు స్కేల్‌ ఆఫ్‌ ఫైనాన్స్‌
- చంద్రబాబు హయాంలో వేరుశనగ ఎకరాకు రూ.18 వేలు
- నేడు రూ.38 వేలకు పెరిగిన గరిష్ట రుణ పరిమితి
- అన్ని పంటల రైతులకూ సాయం

ఒంగోలు సెంట్రల్‌: రైతు వేసే ప్రతి అడుగులోనూ వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం తోడుగా నిలుస్తోంది. మాటల్లోనే కాకుండా చేతల్లోనూ చూపిస్తోంది. ఏటా ఖరీఫ్‌ రాగానే పంట పెట్టుబడులకు రైతులు ఇబ్బంది పడకుండా జూన్‌లోనే మొదటి విడతగా వైఎస్సార్‌ రైతు భరోసా- పీఎం కిసాన్‌ కింద రూ.7,500 క్రమం తప్పకుండా ఇచ్చారు. మరో వైపు బ్యాంకుల ద్వారా పంట రుణాల రెన్యువల్స్‌, కొత్త రుణాల పంపిణీకి ప్రాధాన్యత ఇస్తున్నారు. పంట పెట్టుబడులు, వస్తున్న దిగుబడులు బేరీజు వేసుకుని గరిష్ట రుణ పరిమితి (స్కేల్‌ ఆఫ్‌ ఫైనాన్స్‌) ఖరారు చేస్తూ రైతులకు మేలు చేస్తున్నారు.

పెరిగిన పరపతి ...

2019లో అధికారంలోని వచ్చిన వైఎస్సార్‌ సీపీ సర్కార్‌ రైతులకు బ్యాంకుల ద్వారా అందించే పంట రుణాలకు సంబంధించి స్కేల్‌ ఆఫ్‌ ఫైనాన్స్‌ పెరిగేలా చర్యలు చేపట్టింది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) ఆధ్వర్యంలో నాబార్డు, లీడ్‌ బ్యాంకు, ప్రధాన బ్యాంకర్లు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ (డీఎల్‌టీసీ) సమావేశమై వాస్తవ పరిస్థితులపై చర్చించి రుణ పరిమితి ప్రతిపాదనలు తయారు చేసి రాష్ట్ర సాంకేతిక కమిటీ (ఎస్‌ఎల్‌టీసీ)కి పంపించి ఖరారు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గతంలో చంద్రబాబు హయాంలో ఈ ప్రక్రియ తూతూ మంత్రంగా చేపట్టేవారు. దీంతో రైతులకు పెద్దగా ప్రయోజనం కలగలేదు. అయితే 2019 తర్వాత రైతులకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా పంట రుణసదుపాయం కల్పిస్తూ వస్తోంది.

2018, 2024లో ప్రధాన పంట గరిష్ట రుణ పరిమితి ఇలా...

పంట పేరు	2024లో (ఎకరానికి రూ.)	2018లో (ఎకరానికి రూ.)
వరి	43 వేలు	25 వేలు
వేరుశనగ	38 వేలు	18 వేలు
జొన్న	25 వేలు	12 వేలు
మొక్కజొన్న	33 వేలు	16 వేలు
కంది	20 వేలు	12 వేలు
శనగ	34 వేలు	20 వేలు
పత్తి	42 వేలు	31 వేలు
పచ్చిమిరప	76 వేలు	49 వేలు
ఎండు మిరప	1 లక్ష	66 వేలు
మల్బరీ	1.05 లక్షలు	55 వేలు
టమాట	90 వేలు	55 వేలు
ఉల్లి	44 వేలు	30 వేలు
కరివేపాకు	47 వేలు	35 వేలు
అరటి	1.20 లక్షలు	55 వేలు
దానిమ్మ	97 వేలు	56 వేలు
కర్బూజా	55 వేలు	35 వేలు
ద్రాక్ష	లక్ష	80 వేలు
మామిడి	38 వేలు	25 వేలు
చెరకు	45 వేలు	38 వేలు

2018లో ఎకరా వరి సాగుకు రూ.18 వేలు ఇస్తుండగా 2024లో రూ.43 వేలకు, వేరుశనగకు రూ.18 వేలు ఇస్తుండగా రూ.38 వేలకు పెంచటం గమనార్హం. దీంతో ఏప్రిల్‌ నుంచి ఆగస్టు వరకు రైతులు పంట రుణాల రెన్యువల్స్‌, కొత్త రుణాల కోసం బ్యాంకులను వినియోగించుకుంటున్నారు.

రైతులకు ఉపయోగం



వివిధ రకాల పంటలు సాగు చేస్తున్న రైతులకు బ్యాంకులిచ్చే రుణాలు ఎంతగానో ఉపయోగపడుతుంటాయి. వ్యవసాయ పెట్టుబడులకు అటు ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వగా, బ్యాంకులు పంట రుణాలు ఇవ్వటంతో ఎలాంటి ఆందోళన చెందకుండా వ్యవసాయం చేసుకునేందుకు ఉపయోగపడుతోంది. ప్రభుత్వం తీసుకున్న చర్యలకు బ్యాంకర్లు స్కేల్‌ ఆఫ్‌ ఫైనాన్స్‌ పెంచటంతో రైతులకు మరింత ఉపయోగకరం.

– ఎస్‌.శ్రీనివాసరెడ్డి, మద్దిపూడి

గతంలో ఎన్నడూ లేనంతగా రుణాలు మంజూరు



రైతులకు జగనన్న ప్రభుత్వంలో చాలా మంచి జరిగింది. జగనన్న ప్రభుత్వం వచ్చిన వెంటనే పంట నష్టపరిహారం ఇచ్చారు. దీంతో నాకు రూ.50 వేల వరకు వచ్చాయి. తర్వాత క్రమం తప్పకుండా వైఎస్సార్‌ రైతు భరోసా పథకంతో పాటు, ఇన్‌పుట్‌ సబ్సిడీలు వచ్చాయి. స్కేల్‌ ఆఫ్‌ ఫైనాన్స్‌ పెంచటం వలన సన్న, చిన్నకారు రైతులకు రుణం మరింతగా అంది మేలు జరిగింది.

– కోట గురువారెడ్డి, తాళ్లూరు

ప్రైవేట్‌ వడ్డీ వ్యాపారుల నుంచి విముక్తి



బ్యాంకర్లు రుణ పరపతి పెంచటం వలన రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే బాధ తగ్గింది. ప్రభుత్వం రైతులకు ఐదేళ్ల నుంచి బాగా సహకరించింది. రుణ పరపతి పెరగటంతో పాటు, పండించిన పంటలకు మద్దతు ధర కల్పించటంతో మార్కెట్‌లో రేట్లు బాగా ఉన్నాయి.

– వీరయ్య, కేపీ పాలెం

హైకోర్టు న్యాయమూర్తికి సాదర స్వాగతం

- స్వాగతం పలికిన ఎస్పీ పరమేశ్వరరెడ్డి



హైకోర్టు న్యాయమూర్తికి మొక్క అందిస్తున్న ఎస్పీ పరమేశ్వరరెడ్డి

ఒంగోలు సబర్బన్‌: హైకోర్టు న్యాయమూర్తి కే.శ్రీనివాస రెడ్డికి ఎస్పీ పీ.పరమేశ్వర రెడ్డి ఆదివారం ఒంగోలులో సాదరంగా స్వాగతం పలికారు. ఈ మేరకు ఒంగోలు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేటివ్‌ జడ్జి అయిన శ్రీనివాస రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ పరమేశ్వర రెడ్డి మొక్క అందజేశారు. అనంతరం ఎన్‌ఎస్‌పీ అతిథి గృహం వరకు తీసుకెళ్లిన ఎస్పీ కొంతసేపు ముచ్చటించారు. ఎస్పీతో పాటు ఇతర అధికారులు కూడా ఉన్నారు.

నేడు రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు

కొమరోలు: మండలంలోని తిమ్మారెడ్డిపల్లె గ్రామ సమీపంలో వెలసిన తిరుమలనాథ స్వామి తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. సీనియర్‌ విభాగంలో ఈ పోటీలు నిర్వహిస్తారని, గెలుపొందిన వారికి నగదు బహుమతులు వరుసగా రూ.60 వేలు, రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు అందచేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు 9948912283, 9390815917 నంబర్లను సంప్రదించాలన్నారు.

కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి

- అల్లూరు, మోటుమాల వైఎస్సార్‌ సీపీకి కంచుకోట
- మండలంలో 15 వేల ఓట్లు మెజార్టీ రావాలి
- కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బాలినేని
- నిత్యం అందుబాటులో ఉంటానన్న ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, పక్కన ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి

కొత్తపట్నం: కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేసి అత్యధిక మెజార్టీ తీసుకొచ్చి ఎమ్మెల్యేగా తనను, పార్లమెంట్‌ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానిక నల్లూరి గార్డెన్‌లో ఆదివారం మండల కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి మండల వైఎస్సార్‌ సీపీ అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు, మండల వైఎస్సార్‌ సీపీ యూత్‌ అధ్యక్షుడు ములకా రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కొత్తపట్నం మండలంలో ఓటర్లు ఎన్నిసార్లు పోటీ చేసినా అత్యధిక మెజార్టీ ఇచ్చి ఎమ్మెల్యే చేశారని గుర్తు చేశారు. అందుకే నామినేషన్‌ చేసిన తరువాత మండలంలో ఈశాన్య మూలన ఉన్న అల్లూరు గ్రామం నుంచే ప్రచారం ప్రారంభిస్తానని తెలిపారు. మోటుమాల, అల్లూరు గ్రామాలు వైఎస్సార్‌ సీపీకి కంచుకోటని, గత ఎన్నికల్లో 6,916 ఓట్లు మెజార్టీ వచ్చిందని, ఈ సారి 15 వేల ఓట్ల మెజార్టీ వచ్చేలా లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. కార్యకర్తల మధ్య చిన్న, చిన్న వివాదాలు, విభేదాలు ఉంటే సర్దుకుపోయి కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. మీకు ఏ ఇబ్బంది వచ్చినా నేరుగా నా ఇంటికి వస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలు పెట్టారని, అవి అన్నీ అదేవిధంగా కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌ రెడ్డిని సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కొన్ని మొండి సమస్యలు ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయని, అవి కూడా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఒంగోలు పార్లమెంట్‌ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న పంచాయతీల నుంచి ఇంత మంది సమావేశానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మంచి హృదయం, మంచితనం ఉన్న వ్యక్తి బాలినేని శ్రీనివాసరెడ్డి నియోజకవర్గంలో తనకు ఎంపీ అభ్యర్థిగా స్థానం దక్కడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బాలినేనితో పాటు తాను కూడా పనిచేయటానికి ముందుకొస్తానని తెలిపారు. పూర్తి సమయం మీ సమస్యలు పరిష్కరించడానికి కేటాయిస్తానని, మీకు సేవలు అందించడానికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అల్లూరు, ఆలూరు, గాదెపాలెం, బీరంగుంట, మోటుమాల, గుండమాల, పాదర్తి, రంగాయపాలెం, కె.పల్లెపాలెం, కొత్తపట్నం, గమళ్ళపాలెం, వజ్జిరెడ్డిపాలెం, రాజుపాలెం, ఈతముక్కల, మడనూరు, సంకువారిగుంట గ్రామాల కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఎంత అభివృద్ధి చేశారు, ఎన్ని సంక్షేమ పథకాలు ఇచ్చారు, వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంత అభివృద్ధి చేశారు, ఎంత మందికి సంక్షేమ పథకాలు ఇచ్చారనేది కార్యకర్తలు ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. మనం చెప్పుకోవడానికి ఎన్నో పథకాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్‌ అడ్వైజరీ బోర్డు చైర్మన్‌ ఆళ్ల రవీంద్రరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, సీనియర్‌ వైఎస్సార్‌ సీపీ నాయకుడు పిచ్చిరెడ్డి, మండల ఇన్‌చార్జి యల్లమందారెడ్డి, మాజీ ఎంపీపీలు వాయల మోహన్‌రావు, బలగాని శ్రీనివాసరావు, వీరేపల్లి రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, కోఆప్షన్‌ మెంబర్‌ బాజీ, శంకరరెడ్డి, పూనూరి శైలేష్‌, పి.జానకిరామిరెడ్డి, దొడ్డ రాజుగోపాల్‌రెడ్డి, చాగంటి సుధాకర్‌రెడ్డి, జాలిరెడ్డి, జజ్జర సాంబయ్య, చంద్రశేఖర్‌, అయప్పరెడ్డి, మోటుమాల సర్పంచ్‌ కోడూర గోపి, పురిణి వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పురిణి వెంకట్రావు, గాదె కోటిరెడ్డి, వైఎస్సార్‌ సీపీ అధ్యక్షుడు పురిణి శ్రీనివాసరెడ్డి, గుండమాల సర్పంచ్‌ కారాని జయరావు, కట్టా శేఖర్‌బాబు, ఆదినారాయణ, మూగా బాలాజి, గాలి ముసలారెడ్డి, ద్వారం మురళి, అజీమ్‌, కరిముల్లా, కె.పల్లెపాలెం సర్పంచ్‌ విశ్వనాథపల్లి ఆనంద్‌రావు, మూడు జిల్లాల మత్స్యకార కార్మిక సంఘం అధ్యక్షుడు గొల్లపోతు నాగార్జున, మురళి, కొత్తపట్నం గ్రామ పార్టీ అధ్యక్షుడు బంకా శ్రీధర్‌, ముట్టే కోటేశ్వరరావు, తంబి కాంతారావు, కోడూరి శ్రీను, గొరవరను శివాజి, తంబి వెంకటేశ్వర్లు, రాగాల బ్రహ్మయ్య, బేల్దారి నాగరాజు, మరపాల సుధాకర్‌రెడ్డి, రామలింగం సుధాకర్‌రెడ్డి, తాతా సుబ్బారావు, తాతా నాంచార్లు, టి.శ్రీనివాసరావు, సుబ్బారావు, వజ్జిరెడ్డిపాలెం సర్పంచ్‌ బద్దేల జాలిరెడ్డి, వెంకటకృష్ణ, రాజుపాలెం ఎంపీటీసీ సభ్యుడు ఉప్పుటూరి కోటేశ్వరరావు, గోవింద్‌, మార్టూరి చక్రారెడ్డి, బలగాని శ్రీను, సంజీవరావు, తమలపాకుల కిషోర్‌, చక్రవర్తి, ఏసురత్నం, బద్దేల ప్రమోద్‌రెడ్డి, మడనూరు సర్పంచ్‌ గంగవరపు కోటేశ్వరరావు, వైఎస్సార్‌ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు సామంతుల వీరారెడ్డి, వాయల రోశయ్య, చక్రవర్తి, కసుకూర్తి వెంకట్రావు, శత్రుఘ్న పాల్గొన్నారు.



కొత్తపట్నం మండల వైఎస్సార్‌ సీపీ కార్యకర్తల సమావేశానికి హాజరైన జనం

వైఎస్సార్‌ కుటుంబంపై నమ్మకంతోనే చేరికలు



చేకూరపాడులో అంబేడ్కర్‌ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి మేరుగు



పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న మేరుగు నాగార్జున

- చేకూరపాడులో కార్యకర్తల పరిచయ వేదికలో మంత్రి మేరుగు నాగార్జున

నాగులుప్పలపాడు: సామాజిక న్యాయానికి నిలువెత్తు చిహ్నంగా ఉన్న వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీపై, ఆ కుటుంబంపైన నమ్మకంతోనే ఇతర పార్టీల నుంచి నాయకులు చేరుతున్నారంటే ఆ ఘనత మహానేత వైఎస్సార్‌ ఆయన తనయుడు జగన్‌ మోహన్‌ రెడ్డి పేదల పట్ల చూపిస్తున్న ఆదరాభిమానాలేనని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి మేరుగు నాగార్జున అన్నారు. మండలంలోని చేకూరపాడు గ్రామంలో ఆదివారం వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ నాయకులు, కార్యకర్తల పరిచయ కార్యక్రమానికి వచ్చిన మంత్రి నాగార్జునకు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. డా.బీఆర్‌ అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తి చేసిన నాయకుడిగా దేశ చరిత్రలో ముఖ్యమంత్రి జగన్‌ మోహన్‌ రెడ్డి నిలిచారన్నారు. అలాంటి నాయకుడి పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు జగన్‌ మోహన్‌ రెడ్డితో పనిచేయడం తన జీవితానికి సార్థకత అయిందని నాగార్జున తెలిపారు. ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన జగనన్నకు రాబోవు రోజుల్లో అండగా ఉండి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేయడానికి మనందరం మరింత కృషి చేయాలని కోరారు.

వైఎస్సార్‌ సీపీలో 40 మంది చేరిక

చేకూరపాడు గ్రామానికి చెందిన ఉప సర్పంచ్‌ గుండాల మహేశ్వరరావుతో పాటు 2వ వార్డు సభ్యులు కృష్ణంరాజు, జనసేన నాయకులు చేజర్లయ్యతో పాటు సుమారు 12 కుటుంబాలకు చెందిన 40 మంది టీడీపీ, జనసేన కార్యకర్తలు టీడీపీని వీడి వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మేరుగు నాగార్జున వైఎస్సార్‌ సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్‌ చైర్మన్‌ కొమ్మూరి కనకారావు, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి, మండల కన్వీనర్‌ పోలవరపు శ్రీమన్నారాయణ, పోలినేని కోటేశ్వరరావు, ఎంపీటీసీ గుండాల సంతోష్‌, హరిబాబు, రాయపూడి శ్రీనివాసరావు, చంద్రయ్య, శావా కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కొండపిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



టీడీపీ నుంచి వైఎస్సార్‌ సీపీలో చేరిన వారితో మంత్రి సురేష్‌



మంత్రి సురేష్‌కు భారీగా స్వాగతం పలుకుతున్న కె.బిట్రగుంట ప్రజలు

- మంత్రి ఆదిమూలపు సురేష్‌

జరుగుమల్లి: కొండపి నియోజకవర్గాన్ని భారీ మెజార్టీతో గెలిపించుకొని వాసన్నకు, సీఎం వైఎస్‌ జగన్మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇద్దామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్‌ఆర్‌ సీపీ అభ్యర్థి డా. ఆదిమూలపు సురేష్‌ అన్నారు. జరుగుమల్లి మండల పరిధిలోని కె.బిట్రగుంట గ్రామంలో పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమంలో ఆదివారం మంత్రి ఆదిమూలపు సురేష్‌ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నుంచి గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు భారీ స్థాయిలో బైక్‌ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. గ్రామ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సురేష్‌ మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఒంగోలు వైఎస్‌ఆర్‌ సీపీ పార్లమెంటు అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం వైఎస్‌ఆర్‌ సీపీ నాయకుడు కుండా భాస్కరరెడ్డి నివాసం వద్దకు చేరుకొని ప్రత్యేకంగా వారితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌ మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేసి భారీ మెజార్టీతో కొండపిలో విజయం సాధించాలని, మీ అందరి ఆలోచనల మేర కలిపి పని చేస్తానన్నారు.

పార్టీలో చేరికలు:

వైఎస్‌ఆర్‌ సీపీ నాయకుడు కుండా భాస్కరరెడ్డి ఇంటి వద్ద పలువురు టీడీపీకి చెందిన పలువురు వైఎస్సార్‌ సీపీలో చేరారు. మంత్రి సురేష్‌, భాస్కరరెడ్డి ఇరువురూ వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్‌ఆర్‌ సీపీలో చేరిన వారు చేజెర్ల మాధవ, ఇళ్లూరి ఖాసిం, ఆముదాలపల్లి సోమయ్య, ఆముదాలపల్లి వెంకట శేషయ్య, అద్దంకి వెంకటేశ్వర్లు, అద్దంకి నాగవేణు, ఆముదాలపల్లి శ్రీను, ఆముదాలపల్లి కొండయ్య, ఆముదాలపల్లి నరశింహం ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ వేటగిరి నాగరాజ్యం, ఉప సర్పంచి ఉప్పలపాటి నరసరాజు, నల్లపురెడ్డి శేఖరరెడ్డి, కుండా చెంచి రెడ్డి, నల్లపురెడ్డి భాస్కరరెడ్డి, కొత్తపల్లి వెంకారెడ్డి, తన్నీరు ప్రసాద్‌, గంజి రాంబాబు, కుమ్మరికుంట అనిల్‌, మండల నాయకులు బత్తిన మనోహర్‌, తాటికొండ రామచంద్రరావు, కనపర్తి శేషారెడ్డి భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆనందాల కేళి.. హోలీ









హోలీ పండుగను పురస్కరించుకుని ముందస్తు సంబరాలను ఆదివారం ఒంగోలులో ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్దా రంగులు చల్లుకుంటూ నృత్యాలతో కేరింతలు కొట్టారు. గాంధీ పార్కులో ఫ్రైడ్‌ మీడియా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

ఫొటోలు: సాక్షి, ఒంగోలు

బొల్లికొండరాయస్వామి చరిత్ర పుస్తకావిష్కరణ

కురిచేడు: మండలంలోని ఆవులమంద, పడమరనాయుడుపాలెం గ్రామాల మధ్య గల శ్రీ బొల్లికొండ రాయస్వామి తిరునాళ్ల సందర్భంగా బొల్లికొండరాయస్వామి చరిత్ర పుస్తకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. పుస్తకాన్ని తురిమెల్ల శ్రీనివాస ప్రసాదు రచించగా ఆయా గ్రామాల నాయకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. శ్రీనివాసప్రసాదుకు చరిత్రపై వున్న శ్రద్ధ, ఆవులమంద గ్రామ వీఆర్వోగా పనిచేసే కాలంలో కొండపై లభించిన శాసనాలతోపాటు చరిత్రను తెలుసుకుని పుస్తకాన్నిరచించినట్లు తెలిపారు.

క్లుప్తంగా

బీసీ యువకుడిపై దాడి హేయమైన చర్య

- వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జోన్–5 ఇన్చార్జి బొట్ల రామారావు



గోపిరాజు యాదవ్‌ను పరామర్శిస్తున్న బొట్ల రామారావు

ఒంగోలు టౌన్: ఓటమి భయంతో టీడీపీ నాయకులు ఓ బీసీ యువకుడిపై దాడికి పాల్పడటం హేయమైన చర్య అని వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జోన్–5 ఇన్చార్జి బొట్ల రామారావు తీవ్రంగా ఖండించారు. అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ మండలంలో వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కన్వీనర్ కొండవర్తు గోపిరాజు యాదవ్‌పై టీడీపీకి చెందిన ఉప్పుమాగులూరు గ్రామ నాయకులు పిన్నేటి నాగరాజు, నరేష్, అమర్నేని వినోద్ మారణాయుధాలతో దాడి చేసి గాయపరచడంతో ఒంగోలు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం గోపిరాజు యాదవ్‌ను రామారావు పరామర్శించి మాట్లాడారు. అధిక జనాభా కలిగిన బీసీలు తిరగబడితే మీ పరిస్థితి ఏమిటో ఆలోచించుకోవాలని హెచ్చరించారు. బీసీలు ఆగ్రహానికి గురైతే గ్రామాల్లో తిరగలేరని స్పష్టం చేశారు. గోపిరాజుపై హత్యాయత్నం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీసీ నాయకులు చెన్నుబోయిన మస్తాన్‌రావు, కొనికి వెంకటరావు ఉన్నారు.

విద్యుదాఘాతానికి యువకుడి మృతి

గుడ్లూరు: విద్యుదాఘాతానికి యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని నరసాపురం గ్రామంలో శనివారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన పరుచూరి రాజా(40) అనే దివ్యాంగుడు ఊరి చివర ఉన్న శ్మశాన వాటికిలో బహిర్భూమికి వెళ్లాడు. అక్కడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తీగలు ప్రమాదవశాత్తు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సాయంత్రం 6 గంటలైనా ఇంటికి రాకపోయేసరికి తండ్రి మాలకొండయ్య వెతుకుతూ శ్మశానం వద్దకు వెళ్లగా అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ పక్కన కుమారుడు మృతి చెంది పడి ఉన్నాడు. బంధువుల సహాయంతో రాజాను ఇంటికి తీసుకువచ్చారు. మృతి చెందిన రాజాకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మాలకొండయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుడ్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బలహీనుల కూటమికి ఓటమి భయం

- ఆదరించి గెలిపించండి.. చిత్తశుద్ధితో సేవ చేస్తా
- జగనన్న మన నాయకుడని కాలరెగరేసుకొని చెప్పుకుందాం
- వైఎస్సార్ కుటుంబానికి వీరవిధేయుడిగా సేవచేస్తా
- ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి



ఉమామహేశ్వరపురంలో ప్రజలకు ఫ్యాన్ గుర్తు చూపుతున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, బూచేపల్లి శివప్రసాదరెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ



ఉమామహేశ్వరపురంలో హాజరైన పార్టీ శ్రేణులు

ముండ్లమూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఎన్నికల సంగ్రామంలో ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక బలహీనులంతా ఓటమి భయంతోనే కూటమిగా ఏర్పడ్డారని వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉమామహేశ్వరపురం గ్రామంలో ఆదివారం రాత్రి దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామంలోని మహాలక్ష్మమ్మ ఆలయం, చర్చి, రామాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ప్రచార కార్యక్రమానికి వచ్చిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి, బూచేపల్లి శివప్రసాదరెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ, నందినిలకు మహిళలు హారతులిచ్చి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ తన పాదయాత్రలో ప్రజల కష్టాలు కళ్లారా చూసిన జగన్‌మోహన్‌రెడ్డి..అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. ప్రజల ఖాతాకే నేరుగా రూ.2.57 లక్షల కోట్లు జమ చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రజా పాలనే లక్ష్యంగా జనరంజక పాలన సాగిస్తున్న జగనన్నను ఎదుర్కొనే ధైర్యం లేకనే నిత్యం అబద్ధాలతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్న ప్రతిపక్షాలకు.. ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. జగనన్న లాంటి కొడుకు ఉండాలని ప్రతి తల్లి కోరుకునేలా పాలన సాగిస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 50 శాతం రిజర్వేషన్లు అన్ని రంగాలలో అమలు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. వృద్ధులు, వికలాంగులు కష్ట సుఖాలు తెలుసుకొని ఒకటో తేదీనే పింఛన్ అందిస్తున్న దేశంలోనే ఏకైక సీఎం జగనన్న ఒక్కరేనన్నారు. మీకు మేలు జరిగితేనే ఓటు వేయండని ధైర్యం చెప్పిన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. జగనన్నకు నమ్మిన బంటును కనుకే నాకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించినందున సోదరుడు శివప్రసాదరెడ్డితో కలిసి సేవ చేసే భాగ్యం కల్పించాలన్నారు. నాకు వ్యాపారాలు లేవు, వ్యసనాలు లేవు... పూర్తి సమయం కేటాయించి మీలో ఒకడిగా ఉంటూ చిత్తశుద్ధితో సేవ చేస్తానన్నారు. బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మిరప పండించే రైతులు ఎక్కువగా ఉన్నారని, వారి కష్టాలను పార్లమెంట్‌లో ప్రస్తావించి వారికి అండగా ఉండాలని కోరారు. నాకు, భాస్కరరెడ్డి అన్నకు ఒకే ఒక వ్యసనం ఉందని, అది జగనన్న వ్యసనమేనన్నారు. బూచేపల్లి కుటుంబం నిత్యం పేదల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేసి అండగా ఉంటుందన్నారు. 40 ఏళ్లుగా వైఎస్సార్ కుటుంబానికి వీరవిధేయుడిగా ఉంటున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్న మనకి ఎంపీ అభ్యర్థిగా రావడం మన అదృష్టమన్నారు. చారిటబుల్ ట్రస్టు ద్వారా దర్శి ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలందించాలని కోరారు. జగనన్నను సీఎంను చేసుకోవడమే మనందరి ఏకైక లక్ష్యం అన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తన బిడ్డ బూచేపల్లి శివప్రసాదరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి పక్షాలు అభివృద్ధి లేదని మాయ మాటలు చెబుతున్నాయని, ప్రజల సంక్షేమం అభివృద్ధి కాదా అని ప్రతిపక్షాలను నిలదీయాలని కోరారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ దర్శిలో బూచేపల్లి శివప్రసాదరెడ్డిని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలకు అభ్యర్థి కూడా దొరకలేదంటే ఆయన గెలుపు నల్లేరుపై నడకేనన్నారు. దర్శి గడ్డపై బూచేపల్లి యువకెరటానికి తిరుగులేదన్నారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు ఇద్దరూ జగనన్నకు నమ్మినబంట్లని, వారి గెలుపును ఆపడం ఎవరి తరం కాదన్నారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్‌లు వెంకటరత్నం, కాపా నరసింహారెడ్డి, ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, వైస్ ఎంపీపీలు బంకా రమణమ్మనాగిరెడ్డి, వేముల పద్మావతి జానకిరామయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతి, మండల మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, రెడ్డిసంఘం జిల్లా అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ వేముల పద్మాశ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ గుజ్జుల శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

భక్తి పరవశం

- వెలుగొండలో అంగరంగ వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు
- వేడుకగా ధ్వజారోహణ



ప్రత్యేక అలంకరణలో శ్రీవారు

కొనకనమిట్ల: జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం శ్రీలక్ష్మీఅలివేలుమంగా వెలుగొండ వెంకటేశ్వర స్వామివార్లను పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ వేదపండితులు భార్గవాచార్యులు, దేవులపల్లి రామపవన్‌కుమార్‌శర్మ స్వామివార్లకు సుప్రభాతసేవ, విశ్వక్సేన పూజ, పంచామృతాభిషేకం, అష్టోత్తర పూజ, హోమాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉభయదాతలు పోలంరాజు కొండలరావు సన్స్, ఆలయ కమిటీ ఈఓ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి పర్యవేక్షణలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. ప్రతిరోజూ శ్రీవారు పలు అలంకరణల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారని తెలిపారు. ఆదివారం తెల్లవారు జామున శ్రీవారి కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీవారి ఆలయం, పీఠమీద లక్ష్మమ్మ ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

వాసన్న ఆధ్వర్యంలో యాదవుల సంక్షేమ ఒరవడి

- వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జి బొట్ల సుబ్బారావు



మాట్లాడుతున్న బొట్ల సుబ్బారావు

ఒంగోలు: వాసన్న ఆధ్వర్యంలో జిల్లాలో యాదవుల సంక్షేమ ఒరవడి సాగిందని, రాబోయే ఎన్నికల్లో వాసన్నను అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జి బొట్ల సుబ్బారావు పిలుపునిచ్చారు. స్థానిక రాంనగర్‌లోని తన కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ బీసీలకు నాలుగు రాజ్యసభ సీట్లును వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేటాయించారని, అందులో ఒకటి యాదవులకు లభించిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా తొలి జిల్లా అధ్యక్షుడిగా కూడా యాదవులకే కేటాయించారన్నారు. ప్రస్తుత వైఎస్సార్ సీపీ నగర అధ్యక్ష పదవి కూడా యాదవులకే ఇచ్చారన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యాదవులకు 2014లో ఒకటి, 2019లో ఒకటి, ప్రస్తుతం కందుకూరు, కనిగిరి రెండు సీట్లు లభించాయన్నారు. ఇవి కాకుండా గతంలో జెడ్పీ చైర్మన్, ఒంగోలు మున్సిపల్ చైర్మన్‌గా, ప్రస్తుతం జిల్లా గ్రంథాలయ సంస్థ, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లుగా కూడా యాదవులకే దక్కాయన్నారు. నగరంలో 9 మంది యాదవులకు కార్పొరేటర్ అభ్యర్థులుగా బరిలోకి దింపి అందరినీ గెలిపించుకున్న ఘనత వాసన్నది అన్నారు. యాదవ ప్రొటెక్షన్ ఫోర్స్ కోరగానే స్థానిక కరెంటు ఆఫీసు వద్ద కాటంరాజు విగ్రహానికి సైతం అనుమతి ఇప్పించారని, రూ.3 కోట్ల విలువైన యాదవ కళ్యాణ మండపం, రంగారాయుడు చెరువు వద్ద యాదవ ఆరామ క్షేత్రానికి 18 గదులు, శ్రీనివాస థియేటర్ వద్ద ఆర్యవైశ్య ఆరామ క్షేత్రంతోపాటు సర్వజన ఆరామ క్షేత్రానికి స్థలం మంజూరు చేశారన్నారు. ఇంకా బీసీ భవన్ నిర్మాణంతోపాటు ఆరామ క్షేత్రాలను కూడా వాసన్న చేతులమీదుగా నిర్మింపజేసుకునేందుకు నగరంలోని యాదవ సామాజిక వర్గ ప్రతినిధులు, జిల్లాలోని యాదవ సామాజిక వర్గ ప్రతినిధులంతా వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచి పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ఎవరు ఎన్ని చెప్పినా మనకు మంచి చేసిన నాయకుని పట్ల విశ్వాసం ప్రదర్శించాల్సిన సమయం ఆసన్నమైందని, ఎట్టి పరిస్థితులలోను 2024లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కటారి ప్రసాద్ పేర్కొన్నారు. సమావేశంలో చావలి శివప్రసాద్, కుట్టుబోయిన కోటి యాదవ్, కార్పొరేటర్ నాగం వెంకట శేషయ్య, జాజుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దామచర్ల చెప్పేవన్నీ అబద్ధాలే

- చేపల మార్కెట్‌కు ఖర్చు చేసిందే రూ.1.27 కోట్లు
- రూ.4 కోట్లతో అభివృద్ధి చేశానని దామచర్ల అసత్య ప్రచారం
- చేపల మార్కెట్‌ను అభివృద్ధి చేసింది మేమే
- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



చేపల మార్కెట్‌లో పర్యటిస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు సబర్బన్: దామచర్ల చెప్పేవనీ అబద్ధాలేనని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో ఉన్న చేపల మార్కెట్‌ను బాలినేని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ ఇటీవల దామచర్ల జనార్దన్ మార్కెట్‌ను రూ.4 కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు చేపల మార్కెట్‌కు ప్రభుత్వం మంజూరు చేసిందే రూ.1.27 కోట్లని, మరీ మిగిలిన రూ.2.73 కోట్లు ఏం చేశావని జనార్దన్‌ను ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించుకొని దిగమింగావా అంటూ నిలదీశారు. ఆ డబ్బులు ఏమయ్యాయో మత్స్యకారులకు చెప్పాలని, లేకుంటే వారి ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. నగరంలో చేపల మార్కెట్ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని చెప్పారు. పచ్చ మీడియా, పత్రికల అండచూసుకొని అబద్ధాలు చెబితే ప్రజలు నమ్ముతారనుకుంటే సిగ్గుచేటన్నారు. దామచర్ల అబద్ధాలు చెప్పుకొని పబ్బం గడుపుకుంటూ రాజకీయాలు చేస్తున్నారన్నారని ధ్వజమెత్తారు. అబద్ధాలు చెప్పడం తనకు చేతకాదని, మాట ఇస్తే చేసి తీరుతానని స్పష్టం చేశారు. చేపల మార్కెట్‌లో షెడ్డు నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని, అందులో భాగంగా షెడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశామన్నారు. రాష్ట్ర ఫిషర్‌మెన్ కార్పొరేషన్ డైరెక్టర్ చేపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చేపల మార్కెట్‌ను కమర్షియల్ కింద నమోదు చేయటంతో ఒక్కో షాపుకు రూ.4 వేలు అద్దె కట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, ఫిషర్ మెన్ మహిళా సొసైటీ కింద చేపల మార్కెట్ రిజిస్టర్ అయిందని, సొసైటీ కింద అయితే బాడుగలు చాలా తక్కువగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకర్, చేపల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ అయిలా జాలరామ్, వైస్ ప్రెసిడెంట్ చేపల విజయ్, మత్స్యకారుల మహిళా సొసైటీ కార్యదర్శి గంగమ్మ, సభ్యులు గొల్లపోతు మంగా, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

సేవకుడిగా ఉండి అభివృద్ధి చేస్తా



ప్రచారంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబుతో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

- నేను జగనన్న పంపిన సైనికుడిని
- ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు నిత్యం కష్టపడి పనిచేస్తానని, మీకు సేవకుడిగా ఉంటానని ఎమ్మెల్యే అన్నా రాంబాబు హామీ ఇచ్చారు. పట్టణంలోని 30వ వార్డులోని విజయటాకీస్ ఏరియా వద్ద నుంచి ఆదివారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పంపిన సైనికుడిని, కార్యకర్తనని అన్నారు. అందరూ ఐకమత్యంతో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఇంటింటి వద్ద మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికి మా ఓటు మీకేనంటూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ మార్కాపురం నుంచి నన్ను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్‌గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మీకు మంచి జరిగింది అనిపిస్తే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మార్కాపురం అభివృద్ధి పథంలో నడిచిందన్నారు. కుల, మత, ప్రాంత, పార్టీల బేధం లేకుండా అర్హులందరికీ ఠంచన్‌గా ఒకటో తేదీనే పింఛన్ అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఐదేళ్లలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, సంక్షేమం, అభివృద్ధి సమానంగా జరిగాయన్నారు. ఇలాంటి మంచి పథకాలన్నీ అమలు కావాలంటే వచ్చే ఎన్నికల్లో మీరంతా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తమను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ 1, 2, షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు, గుంటక సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పీఎల్‌పీ యాదవ్, కౌన్సిలర్లు బుశెట్టి నాగేశ్వరరావు, రంగలక్ష్మమ్మ, చాటకొండ చంద్ర, నగేష్, సిరాజ్, కరీంబాషా, వనజాక్షి, దొడ్డ భాగ్యలక్ష్మి, నాసర్‌వలి, సెక్షావలి, డాక్టర్ కనకదుర్గ, తడికమళ్ల బాలసుబ్బారావు, నాగ అరుణ, లత రామకృష్ణారెడ్డి, రోజ్‌లిడియా, దుర్గ, రఘుపతి శివ, నజీర్‌అహ్మద్, తాళ్లపల్లి ప్రసాద్, అమీరుల్లాఖాన్, సతీష్, బి బాలకృష్ణారెడ్డి, నాగ సుధీర్, రాఘవేంద్ర, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలి



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ కిషోర్‌బాబు

రాజుపాలెం (కొత్తపట్నం): రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఒంగోలు డీఎస్పీ కిషోర్‌బాబు సూచించారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలో ఆదివారం ఓటుహక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలన్నారు. సరైన నాయకుడిని, నిజాయితీ, సమర్థవంతమైన పరిపాలన చేసే నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. నగదు, మద్యానికి అమ్ముడుపోకూడదన్నారు. ఏ రాజకీయ నాయకుడైన ప్రలోభాలు పెడితే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రెండో పట్టణ సీఐ జగదీష్, ఎస్సై బి.సాంబశివరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాపులకు అండగా వైఎస్సార్ సీపీ

- కాపుల ఆత్మీయ సమావేశంలో మంత్రి మేరుగు నాగార్జున



మంత్రి మేరుగు నాగార్జునను సత్కరిస్తున్న కాపు సంఘ నాయకులు

చీమకుర్తి: వైఎస్సార్ సీపీ కాపులకు అండగా నిలుస్తోందని ఆ పార్టీ సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. ఆదివారం పేర్నమిట్ట లింగారెడ్డి కల్యాణ మండపంలో నిర్వహించిన సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయి కాపుల ఆత్మీయ సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాపులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లుగా అండగా ఉంటున్నారన్నారు. అందులో భాగంగా సంతనూతలపాడు నియోజకవర్గంలోని కాపులను కలుపుకుని కలిసికట్టుగా పనిచేస్తానన్నారు. నియోజకవర్గంలోని కాపులకు ప్రాధాన్యం ఇచ్చి వారి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ తరపున పోటీచేస్తున్న తనను ఎమ్మెల్యేగా మంచి మెజార్టీతో గెలిపించేందుకు కాపులు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నాలుగు మండలాల్లోని కాపు సంఘ నాయకులు గజమాలతో శాలువా కప్పి మంత్రి మేరుగు నాగార్జునను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు కౌన్సిలర్ బీమన వెంకట్రావు, ఆముదాలపల్లి రామబ్రహ్మం, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, జ్యేష్ఠ శ్రీనివాసరావు, పాలడుగు సుబ్బారావు, మంచా హరికృష్ణ, ఇతర మండలాల నాయకులు పాల్గొన్నారు.

వై.పాలెంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన



టీడీపీ కార్యాలయానికి వేలాడుతున్న ఫ్లెక్సీలు



ఎన్టీఆర్ విగ్రహానికి ఏర్పాటు చేసిన బోర్డు

- అధికారులకు కనిపించని టీడీపీ ఫ్లెక్సీలు



త్రిపురాంతకం రోడ్డులో రెపరెపలాడుతున్న బీసీవై జెండాలు

యర్రగొండపాలెం: పట్టణంలో యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగుతున్నప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. బహిరంగంగా టీడీపీ ఫ్లెక్సీలు కనిపిస్తున్నప్పటికీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌ను అభివృద్ధి చేసి ప్రయాణికుల సౌకర్యార్థం గతంలో షెల్టర్ ఏర్పాటు చేశారు. ఆ షెల్టర్‌కు వైఎస్సార్ ప్రయాణ ప్రాంగణం అని బోర్డు పెట్టారు. ఆ బోర్డులో వైఎస్సార్ పేరు ఉందని పచ్చనేతలు అభ్యంతరం తెలిపి దానిపై తెల్లరంగు పూయించారు. స్థానిక కొలుకుల, వినుకొండ రోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి ముసుకు కప్పారేగానీ ఆ విగ్రహం దిమ్మెపై ఉన్న జైజై తెలుగుదేశం అనే పదాలను మాత్రం తొలగించలేదు. స్థానిక బంగ్లా రోడ్డులో ఉన్న టీడీపీ కార్యాలయానికి చంద్రబాబు, లోకేష్, ఎరిక్షన్‌బాబు ఫొటోలతో కూడిన ఫ్లెక్సీ అలాగే ఉంది. ఇవన్నీ బహిరంగంగానే ఉన్నప్పటికీ అధికారులకు ఎందుకు కనిపించడంలేదని ఆ ప్రాంతంవారు ప్రశ్నిస్తున్నారు. త్రిపురాంతకం రోడ్డులో బీసీవై పార్టీకి చెందిన జెండాలు యథేచ్ఛగా ఎగురుతున్నాయి. బహిరంగ సభ కోసం ఏర్పాటు చేసిన పదులకొద్ది జెండాలు ఆ ప్రదేశంలో ఎగురుతూనే ఉన్నాయి. ఇవి కూడా అధికారులకు కనిపించకపోవడం శోచనీయం. వైఎస్సార్ సీపీకి చెందిన ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లను పూర్తిగా తొలగించిన అధికారులు.. టీడీపీ వారివి మాత్రం ఎందుకు వదిలిపెట్టారని, అక్కడికి వెళ్తే పచ్చనేతలు గొడవలకు దిగుతారన్న భయంతో వాటి జోలికి వెళ్లడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.